కొమ్మినేని పాపతో శేషగిరిరావు

ఉదయం తొమ్మిది గంటలు దాటు తోంది. చలికాలం కావడాన సూర్యుడు తన ప్రతాపాన్ని తీవ్రంగా చూపలేక పోతు న్నాడు. మద్రాసు మహానగర పురవీధుల్లో జనం ఉన్న కొద్ది విండవేడిని అనుభవిస్తూ తమ తమ గమ్యాలకు బయలుదేరారు.

శాంతి చేతిలో పుస్తకాలు ఊపుకుంటూ చకచకా నడుస్తోంది. తెల్లని ఆమె ముఖం విందుకో ఎర్రగా కందిపోయింది. కోపంతో కాబోలు కళ్ళు చీకిరించుకొన్నాయి. ఎర్రని చీరా, అదే కలర్ జాకెట్టు వేసుకుందామె. వాలు జడలో గులాబీ జారి పడిపోవడానికి సిద్ధంగా వుంది. దారిన పోయే కుర్రకారు ఆమె అందమయిన శరీరాన్ని పరీక్షిస్తూ, దృష్టి త్రిప్పుకోలేక అవస్థ పడుతున్నారు.

శాంతి ఇవేమీ గమనించడం లేదు. ఏదో తపనగా, తదేక దృష్టితో ముందుకు పోతున్నది.

మెయిన్ బజార్ దాటి కుడివైపు సందులోకి ప్రవేశించింది. పది...పదకొండు... అఁ...అదే, పన్నెండవ నంబర్ ఇల్లు. ఆ ఇంటి ముందు ఆగిపోయింది. చిన్న డాబా ఇల్లది. ముందు ఖాళీ స్థలంలో రక రకాల పూల మొక్కలు, అందంగా రంగు రంగుల పూలతో విరగ బూసినయ్! గేటు దగ్గరగా వేసుంది. వాకిట్లో ముగ్గు, చల్లిన బంతి పూలూ, పసుపు, కుంకుమ సంక్రాంతి పండుగ దగ్గరకు వచ్చిందని గుర్తు చేస్తున్నయ్! గేటు తెరుచుకుని లోపలికి అడుగు పెట్టింది శాంతి. వరండా మెట్ల వరకు వడచి...

'జానకీ' అంటూ పిలిచింది ఆయాసంగా నిట్టూరుస్తూ!

వాకిలి కర్టెను ప్రక్కకు నెట్టుకొని యాభై ఏళ్ళామె బయటికి వచ్చింది.

'జానకి లేదాండి?' ఈసారి శాంతిగొంతు కొంచెం వణికింది.

ఆమె కళ్ల జోడు సవరించుకొంటూ శాంతివైపు ఎగాదిగా చూసి, 'జానకీ! ఎవరో వచ్చారు చూడు!' అంటూ చిన్న కేక వేసింది.

జానకి బయటికి వస్తూనే శాంతినిచూసి ఆశ్చర్యాన్ని ప్రకటించింది.

'అరె! శాంతీ! నువ్వా? కమిన్, అడ్రస్ ఏలా తెలుసుకున్నావ్?' అంటూ లోనికి ఆహ్వానించింది.

'ఇదివరలో ఒకసారి నువ్వు చెప్పావుగా! అది గుర్తుండిపోయింది' అంటూ ఆమె వెంట లోపలికి నడిచింది.

జానకి కాలేజీకి వెళ్లడానికి తయారవుతుందిలా వుంది, మంచి హడావిడిలో ఉంది. లోపల గదిలో శాంతిని కూర్చోపెట్టి 'కాఫీ తెస్తానుండు' అంటూ వెళ్లబోయింది జానకి.

'వద్దు. కాఫీ త్రాగే బయలుదేరాను. నువ్వు త్వరగా డ్రస్సవు, వెళదాం. నీతో మాట్లాడాలి.' అంటూ వారించింది శాంతి.

'నాతో మాట్లాడాలా? ఏమిటబ్బా అంత గొప్ప విషయం?' – నవ్వుతూ అంటూ మరొక గదిలోకి వెళ్ళి డ్రస్ చేసుకోసాగింది జానకి. శాంతి తన ఇంటికి రావడం జానకికి ఆశ్చర్యం, దాంతోపాటు ఏదో తెలియని అనుమానం కలిగినయ్! కాలేజీలో శాంతి తనకంటే సీనియర్! తను కాలేజీలో చేరిన మొదట్లో శాంతి తనతో ఎంతో సరదాగా మాట్లాడేది. అటువంటిది ఒక నెల నుంచి తనతో మాట్లాడడమే మానివేసింది. ఎన్నో సార్లు తన యింటికి రమ్మని ఆహ్వానించినా రానిమనిషి, యిలా చెప్పా పెట్టాకుండా ఎందుకొచ్చిందో? ... ఆలోచనలతోనే పనులన్నీ ముగించుకొంది జానకి, పుస్తకాలు పట్టుకుని శాంతి దగ్గరకు వచ్చి 'పద! వెళదాం' అంది. శాంతి తల ఎత్తి ఆమెను చూసి, లేచింది.

ఆకుపచ్చ జార్జెట్ చీరా, తెల్లనిగ్లాస్కో జాకెట్టు, రెండు జడలు, చేతికి సన్నని వాచీ, నిరాడంబరంగా వుంది ఆమె అలంకరణ. చామనచాయ, పెద్ద అందమయినది గాకపోయినా వికారి మాత్రం కాదు.

'దీనిలో ఏం ఆకర్షణ ఉందని, అతను దీని వెంటబడ్డాడు' అని మనస్సులోనే గొణుక్కొంది శాంతి.

వరండాలో పడే ఎండకో చలి కాచుకుంటున్న తల్లితో, 'వెళ్లొస్తానమ్మా' అంది జానకి.

'వెళ్ళిరా! అదేమిటే టిఫిన్ బాక్స్ ఏదీ?'

'ఈ రోజు వద్దులే! క్యాంటీన్‌లో టిఫిన్ చేస్తాను' అంటూ గేటుతెరచి వెళ్లబోయిన జానకి, వెనక్కొచ్చి, బంతిపూలు రెండు కోసుకొచ్చి శాంతి కివ్వబోయింది.

'బంతిపూలు నా కిష్టం వుండదు.' గంభీరంగా అంది శాంతి. ఒక్క క్షణం మొఖం చిన్నబుచ్చుకుని, అంతలోనే నవ్వేస్తూ వాటిని తన జడలో తురుముకుంది జానకి.

సందు దాటి మెయిన్ బజారుకొచ్చారిద్దరూ. జానకి శాంతి వైపు చూస్తూ ఆలోచిస్తోంది. శాంతి తనతో ఏం మాట్లాడాలి అనుకుంటుంది? ఆమె ముఖం ఎందుకు అలా బిగిసిపోయి, కోపంగా వుంది? ఆమె యిన్నాళ్ళూ తనతో మాట్లాడటం ఎందుకు ఆపేసింది ...

శాంతి మౌనాన్ని భంగపరుస్తూ...'నిన్న సాయంత్రం నువ్వు బీచ్‌కి వెళ్ళావుగదు?' అనడిగింది. ఆ ప్రశ్నకు ఉలిక్కిపడింది జానకి.

'లే...దు! అఁ అవును. ఎందుకు? నువ్వు వచ్చావా?' కంగారు పడింది జానకి.

శాంతి పేలవంగా నవ్వి 'అవును. వచ్చాను. నీవెంట మరొకతను వున్నాడు. అందుకనే దూరంగా ఉండిపోయాను' అంది.

ఆ మాటతో జానకి నవనాడులు కృంగిపోయినై! అయితే శాంతి, తను రాజుతో బీచ్‌కి వెళ్ళడం చూసిందన్న మాట. అయ్యో! ఈ విషయం నలుగురికి తెలిస్తే?... గాబరా పడింది జానకి. మళ్ళీ 'తెలిస్తే యేం? తనూ, రాజూ త్వరలోనే పెళ్ళి చేసుకోబోతున్నారు. దీనిలో తప్పేముంది. అయినా, నా స్వవిషయం ఈమె కెందుకు?...అనుకుని మనసు కుదుటపరుచుకుని, యింకేమి అడుగుతుందో అని ఎదురుచూసింది. కానీ, కాలేజీ దగ్గరపడే వరకూ, శాంతి ఏమీ మాట్లాడలేదు.

'అలా తోటలో కొంచెంసేపు కూర్చుందాం రా' అంటూ జవాబుకి ఎదురు చూడకుండానే తోటవైపు నడిచింది శాంతి. అప్పటికే కైమ్ అవటాన, స్టూడెంట్స్ అందరూ తమతమ క్లాసుల్లోకి వెళ్ళిపోతున్నారు.

కాగితం పూలచెట్ల గుబురులో యిద్దరూ కూర్చున్నారు.

'భాస్కరం ఎన్నాళ్ళుగా తెలుసు నీకు?' సూటిగా జానకి కళ్ళల్లోకి చూస్తూ ప్రశ్నించింది శాంతి.

ఒళ్ళు మండిపోయింది జానకికి. యింత సేపూ సస్పెన్సులో పెట్టి యిదా తనిడ అడగదల్చుకుంది?... అదీగాక, ఏమిటా చూపు! కోపంగా, తీక్షణంగా! వచ్చిన కోపాన్ని దిగమింది...

'భాస్కరం ఎవరు?' విసుగ్గా ఎదురు ప్రశ్న ప్రశ్నించింది జానకి

'బుకాయించకు. అతనితో నువ్వు చాలా చోట్ల కనిపించావని వాళ్ళూ వీళ్ళూ చెబుతుంటే యిన్నాళ్ళు నమ్మలేక పోయాను. నిన్న నేనే ప్రత్యక్షంగా చూసాను' కోపంతో కళ్ళు ఉరిమినయ్ శాంతికి.

'బుకాయించ వలసిన అవసరం నాకు లేదు. నువ్వు చెప్పే భాస్కరం ఎవరో నాకుతెలియదు.' కఠినంగా జవాబుచెప్పింది జానకి.

'పేరయినా నినలేదుగదూ? అయితే నీకేమి తెలియవంటావ్?' హేళనగా అడి

నారీశాపం

టింది శాంతి.

జానకి ఓర్పు నశించిపోయి, 'అనవసరంగా క్రాస్ ఎగ్జామిన్ చెయ్యకు. నువ్వు చెప్పే భాస్కరం పేరయినా నేను వినలేదు. నువ్వు పొరబడివుంటావు. నాకు క్లాసుకు టైంఅయింది. వస్తా' అంటూ విసురుగా లేచి వెళ్ళిపోయింది జానకి.

వెళుతున్న ఆమెను చూస్తూ తీవ్రంగా ఆలోచిస్తూ అలానే కూర్చుండి పోయింది శాంతి.

* * *

ఆ తరువాత వారంరోజులు జానకి కాలేజీకి రాలేదు. శాంతి జానకికోసం రోజూ ఎదురు చూస్తూనేవుంది. పాఠాలమీద ధ్యాస పోవడంలేదు తనకు. జానకి, తన భాస్కరంతో ఎక్కడెక్కడో షికార్లు కొడుతున్నట్లు ఆలోచనలు వస్తున్నయ్! తను కళ్ళారా చూసింది ఆరోజు. భాస్కరం చేతుల్లోవ్రాలి జానకి, అతనితో ఎంతో వినుపుగా మాట్లాడటం! అయితే...అయితే భాస్కరం అమెను పెళ్ళిచేసుకుంటాడా? తనని మర్చిపోతాడా? అయితే తనను భాస్కరం మోసం చేసినట్లేనా? అసలు ఆ రోజు...బీచ్‌లో భాస్కరాన్ని జానకిని ఒకటిగా చూసిన రోజు ... వాళ్ళిద్దర్నీ రెడ్ హాండెడ్‌గా పట్టుకునుంటే?... ఛ! ఆ దృశ్యాన్ని చూడలేకేగా, ఒక్కక్షణం అక్కడ వుండలేకేగా, తను టాక్సీలో యింటికి వెళ్ళిపోయింది...అలా వెళ్ళిపోకుండా, ఆరోజే భాస్కరాన్ని నిలదీసినట్లయితే?... ఏమో? యింత వలిచేసినవాడు, తనను గుర్తుపట్టనట్లుగా ప్రవర్తిస్తాడని నమ్మకం ఏముంది? ఆ క్షణంలో తనెవరో అతనికి తెలియదంటే,...జానకిముందు తనకు ఎంత పరాభవం జరిగివుండేది?...అసలు అదే, ఏదో ఎత్తుపేసి, అతన్ని వలలో వేసుకుని వుంటుంది. ఎలాగయినా భాస్కరాన్ని ఆమె నుండి తప్పించాలి. తననాణ్ణిగా చేసుకోవాలి. అప్పటివరకూ తనకుశాంతి, ప్రశాంతతలేవు. ఏవిధంగనయినా భాస్కరం తనవాడుకావాలి. ...అంతే! ఒక నిర్ణయానికి వచ్చినట్లుగా క్లాసులోంచి బయటకు నడిచింది శాంతి.

తను యిప్పుడు ఎక్కడికి వెళ్ళాలి? ... భాస్కరాన్ని కలుసుకోవాలి. తన వేదన అంతా అతని ముందు వెల్లడించాలి. కానీ...కానీ...భాస్కరం యిల్లు ఎక్కడని తను వెతుకుతుంది? ఎన్నిసార్లు అడిగినా భాస్కరం తన అడ్రసు చెప్పలేదు. నెనక్కి వెళ్ళి కాలేజీ హెడ్‌క్లార్కుని అడిగితే?... ఛీ! వాళ్ళంతా ఏమనుకుంటారు?...భాస్కరం!...ఎక్కడున్నావ్ నువ్వు! నా ఆవేదన అర్థం చేసుకోవూ? ... అతని అందమయిన విగ్రహం ఆమె కళ్ళముందు మెరిసింది.

భాస్కరం క్రితం సంవత్సరంతో బి.ఏ. కోర్సు పూర్తి చేసుకొని కాలేజీ వదిలి పెట్టాడు. అతను బి.ఏ. లాస్ట్ ఇయర్‌లో ఉండగా, తను పి. యు. సి. లో ప్రవేశించింది. కాలేజీకల్లా అందగాడయిన అతను చుక్కల్లో చంద్రునిలా ప్రకాశిస్తూ ఉండేవాడు. బాగా డబ్బున్నవాడూ, స్థితిమంతుడు అవడం మూలాన, అతని కారూ. ఏరోజూ చూసి, అతని పరిచయానికై అందరూ తహతహలాడుతుండేవారు. కొందరు అమ్మాయిలు తెగింది అతనికి ప్రేమలేఖలు కూడా వ్రాసేసారు. తను మాత్రం అతన్ని ఎప్పుడూ లెఖ్ఖచేయనట్లుగా ప్రవర్తించేది. ఆ ప్రవర్తనే, అతనికి తన మీద మంచి అభిప్రాయాన్ని కలిగించి ఉండొచ్చు. ఒక మంచి ముహూర్తాన, అతను తనతో మాట్లాడటం సాగించాడు. కారులో లిఫ్ట్ యిస్తాననేవాడు. కానీ తనెప్పుడూ ముభావంగానే ఉండేది. కొన్నాళ్ళకు, భాస్కరం పట్టిన పట్టు విడవకుండా, తనకోసం తపన పడటం గమనించి, అతను తనను ప్రేమిస్తున్నాడని నమ్మి, మనస్సు చలించి, పట్టు వీడి, అతని కారెక్కింది. అంతే!... ఆ తరువాత కొన్నాళ్ళు ఆనందంలో తేలిపోయింది తను. సినిమాలు, షికార్లు, పిక్‌నిక్‌లు—యిన్నాళ్ళూ చాలా సరదాగా గడిచింది. తను భాస్కరానికి భార్య నయిపోయినట్లుగానే కలలు గన్నది. తను పెళ్ళి ప్రసావన తెచ్చినప్పుడు, 'నా భార్య కూడా బి. ఏ. అనిపించుకోవాలి. నాలో సమానమైన చదువుండాలి. ఆ తరువాతే పెళ్ళి. ముందు డిగ్రీ కోర్సు పూర్తి చెయ్!' అనేవాడు—అని తనను మురిపించాడు. తను వాళ్ళింటికి వస్తానంటే—'అప్పుడే వద్దు' అనేవాడు. కనీసం అడ్రసయినా చెప్పేవాడు కాదు. ఎక్కడో మాంబళంలో వుంటున్నానని అనేవాడు. తనని కలుసుకోవా లనుకున్నప్పుడల్లా, లోకల్ కార్డు వ్రాసేవాడు. కానీ రెండు నెలలనుంచీ అతని జాడ తనకు తెలియలేదు. ఇన్నాళ్ళూ తను ఎన్నో అనుమానాలకూ, ఆలోచనలకూ గురి అయింది. మనస్సు బాగుండక, చదువు మీద ధ్యాస రాక, ఒక రోజు బీచ్‌కి వెళితే.....అతను చూసింది...భాస్కరాన్ని, జానకిని—కలిసి—ఒకటిగా! జంటగా!...కారు హారన్శబ్దంతో ఉలిక్కిపడింది శాంతి తను యిప్పుడు నడి రోడ్డుమీద వుంది. ఆలోచనలు కట్టిపెట్టి ఫుట్‌పాత్ పైకెక్కి, తన యింటికి నడక సాగించింది శాంతి.

* * *

యింటికి చేరుకునే సరికి వాళ్ళు ఆమె చిన్న తమ్ముళ్ళు బంతి ఆట ఆడుతున్నారు. పుస్తకాలు టేబిల్ పైకి విసిరి ప్రక్కకి తిరిగింది శాంతి. ఆశ్చర్యపోతూ, 'జానకి, నువ్వా? ఎప్పుడొచ్చావ్' అంది, మూలగా సోఫాలో కూర్చొని వున్న జానకిని చూసి.

నీరసంగా నవ్వింది జానకి.

'కొంచెం సేపయింది. అలా డాబా మీదకు వెళ్ళామా?'

'రెండు నిమిషాల్లో వచ్చేస్తాను' అంటూ లోనికి వెళ్ళి, కాసేపటికి తల్లి పెట్టిచ్చిన కాఫీ రెండు కప్పులతో తెచ్చి ఒకటి జానకికి యిచ్చి, ఒకటి తను త్రాగింది శాంతి.

'నేను కాలేజీ నుండి యింత త్వరగా వచ్చేస్తానని ఎలాగనుకున్నావ్?' అడిగింది శాంతి.

'సాయంత్రానికైనా వస్తావు కదా అని, మనస్సు బాగుండక ముందుగానే వచ్చేసాను' జవాబిచ్చింది జానకి. యిద్దరూ డాబా పైకి వెళ్ళారు.

'ఆరోజు అలా అడిగినందుకు కోపం వచ్చిందా?' శాంతే మొదలు పెట్టింది సంభాషణ.

'లేదు' నొప్పిగా 'శాంతి! నీ సహాయం అర్థించడానికి వచ్చాను. హెల్ప్‌మి'...అంది కళ్ళల్లో ఉబుకుతున్న నీళ్ళను తుడుచుకుంటూ!

'చెప్పు ఏమిటో' శాంతి కనుబొమ్మలు ముడివడినయ్! జానకి అడగబోతున్న విషయం తనకు తెలుసు. లేని గాంభీర్యాన్ని తెచ్చుకుంది శాంతి.

'నేను రాజాని ప్రేమించాను. అతనికీ, మా అన్నయ్యకు ఏదో సినిమా తీయ్యే

టరుతో పరిచయం అయిందట! అప్పుడప్పుడూ మా యింటికివస్తూ వుండేవాడు. నాకుమాత్రం, ప్రతిరోజూ కాలేజీకి వెళ్ళే దోవలో కనపడి బలవంతంగా కారు లిఫ్ట్ యిస్తుండేవాడు. అలా మా పరిచయం పెరిగింది. నన్ను పెళ్ళిచేసుకుంటానని మాయపుచ్చాడు. మా పరిచయం చాలాదూరం పోయింది. నాకిప్పుడు మూడవనెల అని నిన్న డాక్టరు పరీక్షచేసి చెప్పింది. యింట్లో తెలియకుండా జాగత్త పడ్డాను. రాజు, నాకిచ్చిన ఫోన్ నెంబరు ద్వారా ఈ విషయాన్ని అతనికి తెలియచేసాను. కడుపుతీయించుకోమని నిర్లక్ష్యంగా

నారిశాపం

చెప్పి, పెళ్ళిమాట ప్రస్తావిస్తే, అది జరగనివని అంటూ ఫోను పెట్టేశాడు. ఏం చెయ్యాలో తెలియలేదు. యింట్లో చెపితే చంపేస్తారు. రాత్రి అన్నయ్యను మాటల్లో పెట్టి రాజా సంగతులు విచారించాను. అతని పేరు.....పూర్తిపేరు... భాస్కరరాజు అట. నా తలగిరున తిరిగింది. ఆరోజు నువ్వు అడిగిన భాస్కరం, నారాజూ ఒకరేనా? అనే సందేహం కలిగింది. ఏదో అనుమానం వచ్చి, 'అతనికి పెళ్ళయిందా?' అని అడిగాను. 'అంత పరిచయం మాకు లేదు. తెలీదు' అన్నాడు అన్నయ్య. చివరకు మాయమాటలు చెప్పి, అన్నయ్య దగ్గర అతని అడ్రసు తెలుసుకున్నాను. కాస్సేపాగి మళ్ళీ ప్రారంభించింది జానకి. 'వాళ్ళ యింటికి నేరుగా వెళ్ళి అతని తల్లిదండ్రులను కలుసుకుందామని బయల్దేరాను. ఒక్కదానికే ధైర్యం చాలలేదు. అందుకే నిన్ను తీసుకెళదామని వచ్చాను. ప్లీజ్! హెల్ప్ మి!' అంది పెల్లుబికివస్తున్న ఏడుపును దిగమింగుతూ!

శాంత నిశ్చేష్టురాలయింది. ఏమిటి ... భాస్కరం...రాజు... భాస్కరరాజు. ఎంత మోసం. అయితే తనగతి?...తన మానం, కాలుజారి అగాధంలో పడిపోయింది. తన జీవితం నాశనమయింది. ఎలా?...ఎలా?—

జానకి ఏడుపుతో మళ్ళీ ఈ లోకంలో పడ్డది శాంతి. పాపం! జానకి...గర్భవతి... ఆమె కడుపులో పెరుగుతున్న బిడ్డకు ఎవరు రక్షణ?...

'ఏమిటి అలా అయి పోయావు శాంతీ!'

"ఆ! ఏంలేదు...ఏంలేదు జానకి! నువ్వనాడు భాస్కరం తెలియదంటే, నిన్ను అపార్థం చేసుకున్నాను. క్షమించు. భాస్కరరాజు యింత మోసం చేస్తాడా; ఎంతమంది అమాయికుల్ని యిలా నాశనం చేస్తాడో, చూస్తాను. ఈ రోజుతో అతని పాపం పండింది. లే! పద! అతని అంతు తేలుస్తాను' పళ్ళు కొరికింది శాంతి.

జానకి చెప్పిన అడ్రసు ప్రకారం టాక్సీలో బయలుదేరారు యిద్దరూ! శాంతి, తనకూ భాస్కరానికి మధ్య నడిచిన కథ జానకితో చెప్పదలుచుకోలేదు. తనూ, అతని విషయంలో కాలు జారింది. భయంకరమైన భవిష్యత్తు ఆమె కళ్ళముందు తారట్లాడింది. తను స్వతహాగా ధైర్యవంతురాలు. తన జీవితాన్ని ఏలాగయినా దిద్దుకో గలదు. సమాజాన్ని తట్టుకుని నిలువగలదు. కానీ...పాపం ... జానకి...గర్భవతి ..కాబట్టి— కాబట్టి, అతను నావాడు గాకపోయినా, దేవుడనేవాడుంటే, జానకికయినా దక్కనిస్తే చాలు, అనుకుంది భగవంతుని స్మరిస్తూ! గురోజు ఉదయం వరకూ లేని తన త్యాగబుద్ధిని తనే ప్రశంసించుకుంది.

* * *

సువిశాలమైన మేడ ముందు ఆగింది

తాంబూలము—గుణాలు

తాంబూలము

భోజనానంతరం లేదా ఫలహారానంతరం తాంబూలం సేవించడం చాలామందికి అలవాటు.

తాంబూలంలో పుచ్చిపోయిన చెక్కలు వాడకూడదు. చెక్కలకు బూజుకాని, క్రిములు కాని లేకుండా చూసుకొని మంచి చెక్కల్ని తాంబూలంలో వాడాలి. తమలపాకుల ఈనెల సందున కీటకాండములుండకుండా చూసుకోవాలి. నున్నంలో రాళ్ళు లేకుండా చూసుకోవాలి. మెత్తని గవ్వసున్నం వాడడం శ్రేష్ఠం! తెల్లని తమలపాకులు శ్రేష్ఠమైనవి. నవి. ఎండిపోయినవి, ధీలమయినవి, వడలినవి పురుగులు పట్టినవి వాడకూడదు.

తమలపాకులు నీటిజిగటను, దుర్గంధాన్ని, శ్లేష్మాన్ని, వాతాన్ని, గుండెలలోభారాన్ని, కడుపులోని వాతాన్ని, రసదోషాన్ని అజీర్ణాన్ని పోగొట్టును. వీర్యానికి వేడి పుట్టిస్తాయి. పొట్టకు, గుండెకు, బుద్ధికి బలమిస్తాయి. జ్ఞాపకశక్తిని హెచ్చిస్తాయి. దంతవాతాన్ని తగ్గిస్తాయి. గొంతుకను, రొమ్మును శుభ్రపరుస్తాయి. జీర్ణశక్తిని పెంపొందిస్తాయి.

కళ్ళనొప్పులు, రేచీపటి, ఇంకేదయినా కళ్ళ జబ్బులున్నట్లయితే తమలపాకుల రసాన్ని కొంచెం కళ్లలో పిండండి. ఆ బాధలు చాలా వరకూ తగ్గుతాయి.

తమలపాకుల రసాన్ని తేనికి తగుమోతాదులో కొన్నాళ్ళపాటు పుచ్చుకుంటే కామోద్రేకం తగ్గుతుంది.

మిరియాలతో తమలపాకులు రోజూ నమిలి తింటూంటే స్త్రీలకు సంతానం కలుగకుండా నిలువరించబడుతుంది. కాని గర్భాశయానికి జబ్బు చేస్తుంది.

తమలపాకులరసం బిడ్డల దగ్గు, క్షయ, శ్లేష్మం, జ్వరం వీనిని హరిస్తుంది.

తమలపాకుకు ఆముదం రాసి కొంచెం వెచ్చచేసి రొమ్ముపైన ఆముదంరాసి— ఆ ఆకును పట్టీలా వేసినచో బిడ్డల దగ్గు, పగర్పు అణగుతుంది. ఆముదం రాసి— కొంచెం వెచ్చచేసి స్త్రీల వక్షోజాలపై పట్టీలా అంటించినచో స్త్రీల పాలు హరిస్తాయి. గదవ బిళ్లలపై వేసిన గదవబిళ్లలు హరిస్తాయి. సెగడ్డలపై వేసిన అవి అణుగారతాయి.

తాంబూలము లేక కిల్లీ బుగ్గను పెట్టుకొని నిద్రపో కూడదు.

కుష్ఠు, మధుమేహం, మూత్రరోగం, ఉబ్బు, మూత్రకృచ్ఛ్రము, కుసుమరోగం. పొండుపు, మతి చాంచల్యం, మూర్ఛ, శ్వాస, ప్రమేహరోగం, రక్తపైత్యం, విసర్పి మొదలగు చర్మరోగాలు, గ్రహణి, అతిసారంగలవారు, శుష్కించిన శరీరం గలవారు, గాయాలు తగిలినవారు, సర్ప దష్టమయినవారు, ఇంకేదయినా విషదోషానికి గురయినవారు తాంబూలాన్ని వర్జించాలి.

పాలు, నీరు, వెలగపండు, పనసపండు, మామిడిపండు, అరటిపండు, చెరకు, మద్యం, పప్పు, కషాయం, నేతితోవండిన పదార్థం, కొబ్బరికాయ యిని పుచ్చుకొనిన ఒక గంట వరకూ తాంబూలం వేసుకోకూడదు.

తాంబూలంయొక్క దుర్గుణాలకు విరుగుళ్ళు:— 1. కలివీళ్లు, 2. పంచదార.

పెకరణ: ఆకుండి నారాయణమూర్తి

టాక్సీ. గేటుప్రక్క బలమైన కుక్కలు రెండు తచ్చాడుతున్నాయి. వాటిని తప్పి కుని, లోపలికి ఎలా వెళ్లడమా అని చూస్తున్న వాళ్లకు, ఇరవై ఏళ్ల యువతి గేటువైపు రావడం కనపడింది. ఆమె సన్నగా, కొంచెం పళ్లు ఎత్తుగా, ఖరీదైన పట్టు చీరలో, మెడనిండా విలువైన నగలతో వాళ్ల ముందు వచ్చి నిలబడింది ఇద్దర్నీ గమనించి 'రండి! అవి ఏమీ చెయ్యవు' అంటూ గేటు తెరిచి లోపలికి ఆహ్వానించింది. ఇద్దరూ లోనికి వెళ్ళారు. హాల్లో కూర్చోబెట్టి 'ఇప్పుడే వస్తా' నంటూ లోనికి వెళ్ళిందామె.

ఎటు చూసినా ఖరీదైన ఫర్నీచరు, గోడకు మూలగా ఫ్రిజిడేర్, పక్కనే రేడియోగ్రాం, గోడపై విలువైన ఆయిల్ పెయింటింగ్స్—వాటి ప్రక్క ... భాస్కరరాజు కలర్ ఫోటో!

అతని ఫోటో చూడగానే ఇద్దరిలో ఏదో కదలిక కలిగింది. అందగాడు—ఆస్తిపరుడు—అతని భార్య కావడం ఎంతో అదృష్టం—కానీ—చంచల స్వభావుడు! జానకీ, శాంతి వరి ఆలోచనల్లో వాళ్ళు ఉన్నారు. భాస్కరరాజుగాని, అతని కారుగాని, ఇంట్లో వున్నట్లు అనిపించలేదు. మరి ఈమె ఎవరు? అతని చెల్లెలా? లేక బంధువా? ఇంట్లో ఇంకెవరూ కన్పించరేం? మౌనంగా ఒకరి మొఖాలు ఒకరు చూసుకుంటున్న సమయంలో, పనిమనిషితో కాఫీలు పట్టుకొచ్చిందామె! తాము ఎవరైనదీ అడక్కుండానే ఆమె చేసే మర్యాద చూసి ఆశ్చర్యపోయింది శాంతి. వాళ్ళకు స్వయంగా కప్పులు అందజేస్తూ, ఎదుటి సోఫాలో కూర్చొంది ఆమె.

'భాస్కరరాజుగారు లేరా?' శాంతి మెల్లిగా అడిగింది.

'లేరండీ ప్రొద్దుటే బెంగుళూరు వెళ్ళారు. మీరు వారి స్నేహితులేనని మొదటే ఊహించాను.' అంది నవ్వుతూ ఆమె. ఎంత నవ్వుతున్నా ఆమె ముఖంలో ఏదో బాధ గోచరించింది శాంతికి.

'మేము వారి స్నేహితులమే నని ఎలా ఊహించారు?' అడిగింది.

'ఆయనకు ఎవరూ మొగస్నేహితులు లేరనుకుంటాను. ఎప్పుడూ ఆడవాళ్లే ఆయనకోసం వస్తారు. వచ్చినవారిని ఆహ్వానించి, ఆదరించి పంపడమే నా డ్యూటీ. అలా చేయకపోతే ఆయనకు నచ్చదు' అంది, మిమ్మల్ని ఆహ్వానించినందుకు గల కారణం చెబుతున్నాను, అనే ధోరణిలో.

శాంతి, జానకి ఒక్కసారి ఉలిక్కిపడ్డారు. అయితే ఈమె... భాస్కరరాజుకి...?

'మీ...రు...భాస్కరంగార్కి...?' సగంలోనే ఆగిపోయింది శాంతి ప్రశ్న.

'భార్యను.'

ఒక్కసారి వేయిపిడుగులు మీద పడ్డట్టయింది జానకికి. వంద ఏనుగులు తనని ఊపిరి సలుపనియ్యకుండా తొక్కుతున్నట్లు బాధపడింది శాంతి. యిద్దరూ స్తబ్ధులయ్యారు.

'మీరు వారికోసంవచ్చి వెళ్ళారని చెబుతాను. కానీ ఆయన ఎప్పుడు వస్తారో తెలియదు. వూళ్లోవుంటేనే యింట్లో ఉండటం నెలకి ఒకరోజో, రెండు రోజులో!...యింతకీ మీరెవరో చెప్పారుకారు' అడుగుతుంది ఆమె.

జానకి, శాంతి బొమ్మల్లా లేచి నిలబడ్డారు. 'వెళ్ళివస్తాం' అని అనడానికిగాని, ఆమె అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పడానికిగాని, నోరు పెగలలేదు యిద్దరికీ! పోర్టికోలోకి వచ్చారు. ఎదురుగా లాన్‌లో అందంగా అలంకరించబడ్డ కృష్ణునిబొమ్మ కనిపించింది. యిద్దరూ ఒకేసారి భగవంతుని ధ్యానించారు... 'భగవాన్! పాపుల్ని శిక్షించు!'

* * *

ఆ నిముషాన్నే, కారులో బెంగుళూరు ప్రయాణిస్తున్న భాస్కరరాజు, ఏక్సిడెంటులో దారుణంగా మరణించాడని, వారిద్దరికీ తెలియదు. ●

'గలీబీ హాతో' అమలు పరచడం లేదన్నదెవరు? ఎన్నికల ముందు నేనేలా వుండేవాడిని? యిప్పుడేలా వున్నాను??